




రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

ప్రజాశక్తి-కావలి : రైలు భోగీలో పొగలు రావడం కలకలం రేపింది. ఈ సంఘటన శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కావలి రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఉదయం జరిగింది. వివరాల మేరకు చెన్నయ్ నుంచి ఢిల్లీ వెళ్తున్న 12433 నెంబర్ గల రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు కావలికి ఉదయం 9 గంటలకు చేరుకుంది. ఆ సమయంలో ఒక్కసారిగా ఆ రైలు బి-5 భోగిలో పొగలు వచ్చాయి. గమనించిన రైల్వే సిబ్బంది ప్రమాదాన్ని గుర్తించి రైలును ఆపేశారు. మరమ్మతులు చేశారు. మరమ్మతులు చేశారు. దీంతో దాదాపు అరగంట పాటు రైలు కావలిలో ఆగింది. ఆ తర్వాత బయల్దేరి వెళ్లింది. రైలుకు ప్రమాదం ఏర్పడిందని, అందులోని ప్రయాణికులు భయాందోళన చెందారు. భోగీల మధ్య బ్రేకులు ఫెయిల్ కావడంతో పొగలు వచ్చాయని, తాము గుర్తించి, మరమ్మతులు చేశామని, ఎలాంటి భయాందోళన అవసరం లేదని కావలి రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీహరిరావు తెలిపారు.



ప్రభుత్వ ఆధీనంలోనే

విద్య.. వైద్య రంగాలు..!

ప్రొగ్రెసివ్ డాక్టర్స్ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ లింగారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలు అనారోగ్యంపాలైన సమయంలో వారికి కావాల్సిన వైద్య సదుపాయాలు ప్రభుత్వమే కల్పించాలని, ఈ నేపథ్యంలోనే విద్య.. వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాల్సిన అవసరముందని ప్రొగ్రెసివ్ డాక్టర్స్ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కాసుల లింగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజారోగ్య వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం-సవాళ్లు-మార్గాలు' అన్న అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రొగ్రెసివ్ డాక్టర్స్ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కాసుల లింగారెడ్డి హాజరై ప్రసంగించారు. సదస్సుకు ప్రజా రోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి. రమణయ్య అధ్యక్షత వహించారు. తొలుత ప్రజారోగ్యవేదిక రాష్ట్ర సావనీరును నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసులురెడ్డి ఆవిష్కరించారు. ప్రొగ్రెసివ్ డాక్టర్స్ వేదిక తెలంగాణ కన్వీనర్ డాక్టర్ కాసుల లింగారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డబ్ల్యూహెచ్ఓ 'అందరికీ ఆరోగ్యం' అన్న నినాదం ఇచ్చిందన్నారు. ఈ నినాదం విన్న సమయంలో నవ్వు వస్తుందన్నారు. 1978లో సోషలిస్టు రష్యాలో డబ్ల్యూహెచ్ఓ ఒక నమూనాను రూపొందించి 134 దేశాల ప్రతినిధులు సంతకాలు చేశారన్నారు. 50 ఏళ్ల కిందటే ఏదైతే నినాదాన్ని ప్రజలకు తెలియజేశామో ఆ నినాదాన్నే తిరిగి మళ్లీ ప్రకటించడం గమనిం చవ్చన్నారు. శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, సమతుల్యంతో కూడిన వ్యక్తి సమాజంలో ఆరోగ్యవంతుడిగా గుర్తింపబడతారన్నారు. జబ్బు లేకపోవడం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ భావించినట్లు అర్థమవుతుందన్నారు. ఆరోగ్యవంతంగా జీవించేందుకు మనిషికి అవసరమైనవి సేఫ్‌డ్రింకింగ్ వాటర్, శానిటేషన్, స్వచ్ఛమైన గాలి, వెలుతురు కీలక భూమికను పోషిస్తాయన్నారు. ఇవన్నీ అందుబాటులో ఉన్నప్పుడు మనిషి అనారోగ్యానికి గురికాడన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా 22 శాతం ప్రజానీకానికి మంచినీరు సరఫరా జరగటం లేదన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.రమణయ్య మాట్లాడుతూ ప్రజారోగ్యం.. దాని అవసరం ఏమిటి అన్నది కరోనా వచ్చిన అనంతరం ప్రజల్లో ఎక్కువ శాతం మందికి అర్థమైందన్నారు. ప్రజారోగ్యం, ప్రభుత్వ ఆరోగ్య సంస్థ లేకపోతే సాధారణ ప్రజానీకం జీవించలేని పరిస్థితి వస్తుందన్నారు. ఈ విషయాన్ని కరోనా వైరస్ గుణపాఠం నేర్పిందన్నారు. ప్రజారోగ్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి.రాజేశ్వరరావు మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వైద్యులు పలువురు వైద్యులను, ప్రజలను కలిసి వారికి వచ్చిన అనుభవం, వారు గుర్తించిన ప్రధానమైన అంశాలను పరిగణలోకి తీసుకొని ఇంగ్లీషులో 'డిసెంటింగ్ డయాగ్నసిస్' అన్న పేరుతో పుస్తకాన్ని రచించారని, ఆ పుస్తకాన్ని తెలుగు ప్రజల కోసం ప్రజారోగ్య వేదిక మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సురేష్ తెలుగులోకి అనువదించిన 'వైద్యానికి సుస్తి' అన్న పేరుతో తెలుగులోకి అనువదించి రూపొందించిన పుస్తకాన్ని పరిచయం చేశారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కార్యదర్శి టి. కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్‌రావు ఉన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణయ్య

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేస్తోందని యూటిఎఫ్ రాష్ట్ర పధాన కార్యదర్శ కెఎస్ఎస్ ప్రసాద్ విమర్శించారు. ఆదివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోగా కాలయాపన చేస్తూ ఉద్యోగుల ఉపాధ్యాయుల ఓపికని పరీక్షిస్తున్నట్లుగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేసామని పాదయాత్రలు చేసే సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన సిపిఎస్ గురించి మాట్లాడక పోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పిఆర్సి అరియర్స్ బకాయిలు చెల్లించకపోగా రావలసిన మూడు డీఏలను ఇంతవరకు ప్రకటించ లేదని వాపోయారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జూన్ మాసంలో సిపిఎస్ రద్దు కొరకు 5000 మందితో పెద్ద బహిరంగ సభ నిర్వహించి సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డి ఏ లను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటన్నింటిపై ప్రత్యక్ష ఆందోళనలకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరావు మాట్లాడుతూ విలీనం పేరుతో ప్రాథమిక పాఠశాల లలను మూసివేసి మూసివేసిన పాఠశాలలో నాడు నేడు పేరుతో రంగురంగులుగా తీర్చిదిద్దటం ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయటమేనన్నారు. ప్రాథమిక విద్య బలోపేతం చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ ఎంఎల్‌సి ఎన్నికపై సమీక్ష, భవిష్యత్తు కర్తవ్యాలు, పోరాట కార్యక్రమాలు వివరించారు. యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య కోశాధికారి మురళీధర్ రావు జిల్లా కార్యదర్శులు, జిల్లాలోని కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

14 నుంచి దశలవారీ పోరాటాలు

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

గ్రామ రెవెన్యూ సహాయకుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీ నుంచి దశల వారీ పోరాటాలు చేసేందుకు సిద్ధమైనట్లు గ్రామరెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.సుబ్బయ్య పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆయన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కెసి పెంచలనర్సయ్యతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. విఆర్ఎలకు కనీస వేతనంగా రూ.26 వేలు ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ విభాగంలో అతి తక్కువ వేతనాలతో పనిచేసేది విఆర్ఎలేనన్నారు. చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు జీతాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా వాటిని అమలు చేయలేదన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న డిఎను రద్దు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేయడం అన్యాయమన్నారు. నామినీలుగా పనిచేస్తున్న వారసులను విఆర్ఎలుగా నియమిస్తామని హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదన్నారు. ఇప్పటికే అనేక దఫాలుగా ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ఈ నేపథ్యంలో విఆర్ఎల సమస్యలపై దశలవారీ ఆందోళనలు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల14న అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేయడం, 10 నుంచి 30 వరకు ఎంఎల్ఎలు, మంత్రులకు సామూహిక రాయబారాలు జరపడం, మే 2 నుంచి 10 వరకు విజయవాడలో రిలే దీక్షలు చేపడతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే జూన్ మొదటి వారంలో నిరవధిక సమ్మె చెపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాస్కర్, చెంచయ్య, ఓబులేసు, చంద్ర, సీతమ్మ, భాష, శీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఎఆర్ ఎస్ఐకి దేహశుద్ధి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక దర్గామిట్ట పరిధిలోని పోస్టల్‌కాలనీ ప్రాంతంలో నివాసముంటున్న ఎఆర్ ఎస్ఐ వాసు కుటుంబ వ్యవహారం చర్చనీయాంశమైంది. మొదటి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ మరో మహిళను రెండో వివాహం చేసుకొని సహజీవనం చేస్తుండంతో ఆయన తొలి భార్య సామ్రాజ్యం ఆమె బంధువులు తెలుసుకున్నారు. వాసు ఉంటున్న పోస్టల్ కాలనీకి వెళ్లి వేరే మహిళతో ఉన్న ఆయనకు దేహశుద్ధి చేశారు. తన భర్త తనను మోసం చేశాడని, గుంటూరు ప్రాంతానికి చెందిన తనకు 30 ఏళ్ల కిందట వివాహమైంద,ఇ ఇద్దరు పిల్లలున్నారని, తాను జీవించి ఉండగానే మరో మహిళను వివాహం చేసుకొని విడాకులు కావాలని కోర్టును ఆశ్రయించాడని బాధితురాలు సామ్రాజ్యం ఆవేదన వ్యక్తం చేసింది. కోర్టు నుంచి విడాకులు తీసుకోకుండానే మరో మహిళ మౌనికను వివాహం చేసుకుని రహస్య జీవతం గడుపుతున్నారని ఆరోపించింది. పోలీస్ శాఖలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని కోరింది.

'నేడు డయల్ యువర్ కమిషనర్'

ప్రజాశక్తి -కందుకూరు

సోమవారం ఉదయం 10:30 నుంచి ఒంటిగంట వరకు స్పందన కార్యక్రమం కందుకూరు మున్సిపల్ ఆఫీస్ లో నిర్వహించబడుతుందని కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధిపతులు పాల్గొంటారు కాబట్టి ప్రజలు మీకు ఎటువంటి సమస్యలున్న ఈ కార్యక్రమం ద్వారా తెలుపగలరు. ఎవరైతే స్పందనకి రాలేకపోతారో వారు 9177700267 నెంబర్ కు ఫోన్ సమస్యలు తెలుపవచ్చున్నారు.



లింగసమసద్రం మండలంలో..

'జగనన్న నువ్వే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి - ఉలవపాడు

మండలంలోని భీమవరం గ్రామ సచివాలయం 2 పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గృహ సారథులు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్నారు. సచివాలయ కన్వీనర్ దేవండ్ల లక్ష్మీ తేజ. వై ఎస్ ఆర్ సి పి నాయకులు చంద్రగిరి మురళి, చీమకుర్తి కష్ణారెడ్డి, వాలంటీర్లు కోటు విజయ కుమార్, బొమ్మిరెడ్డి సిసింద్రీ, గహసారథులు దేవుండ్ల శ్రీను, దేవుండ్ల చిన్నమ్మ కందుకూరు నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ ఆలూరి రవి ఉన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం

ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాని మండలంలోని పెదపవని గ్రామంలోని ఒకటి,రెండు సచివాలయాల పరిధిలో ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. జెసిఎస్ మండల కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,జడ్పిటిసి సలహదారులు డాక్టర్ చెన్ను ప్రసాద్,వైసిపి నాయకులు మందా కొండయ్య,సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు పాల్గొన్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి -కందుకూరు

దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పలవురు వక్తులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో దళిత, గిరిజన, బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా ఉద్యమానికి నాందికి రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. సిపిఐ, సిపిఎం, ఎంఎఆర్‌పిఎస్ టిడిపి, కాంగ్రెస్, ప్రజాసంఘాల నేతలు అధికారపక్షంలో ఉన్న బలహీనవర్గాల ప్రజాపతినిధులు గొంతు విప్పాలని సిపిఐ కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. ఉద్యమాల ఉధృతం చేయడం ద్వారా దళిత, బలహీన వర్గాలకు అండగా నిలవాలన్నిన అవసరముందని సిపిఎం నాయకులు జివిబి కుమార్ తెలిపారు. దళిత, బలహీ నవర్గాలకు టిడిపి నిరంతరం ఉద్యమి స్తుందని టిడిపి నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి గోసిపాతల మోషే పేర్కొన్నారు. ఇంకా ఎంఆ ర్‌పిఎస్ నాయకులు జలదంకి నరసిం హారావు, దేవదాస్ మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు బి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతరబోయిన ఇతర ప్రజాసంఘాలు పార్టీల ప్రతినిధులు ఉప్పుటూరి మాధవరావు దుర్గాప్రసాద్ రామారావు సుభాన్ మాల్యాద్రి రాము రఫీ రత్తయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇస్కపాలెం సెంటర్లోని క్రైస్తవ ఆరాధన మందిరం (ప్రకాశించు దీపం)చర్చిలో ఫెలోషిప్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ చైర్మన్, పాస్టర్ కుందవరం బాబి ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో ఈస్టర్ పర్వ దిన వేడుకలు జరిగాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, సచివాలయాల ఇంచార్జ్, తోటపల్లిగూడూరు మండలం కోవెరపాలెం సర్పంచ్ తలమంచి సురేంద్ర బాబు ఆదివారం ఈస్టర్ పర్వ దినవేడుకలు మానసిక రోగులు, వికలాంగులు, అనాథ వద్దుల మధ్య నిర్వహించారు.



లోకేష్‌తో నడుస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

'యువగళం' యాత్రలో టిడిపి నేతలు


ప్రజాశక్తి -కందుకూరు


టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు శింగనమల నియోజకవర్గంలో టిడిపి నేతలు సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లతో కలసి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న కందుకూరు నియోజ కవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు. ఉదయం నారా లోకేష్‌ను సన్మానించారు. అనంతరం శింగనమల మండలంలో పాదయాత్రలో పాల్గొన్నారు.

పనిచేయని నిఘా నేత్రాలు

పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు - ఆందోళనలో ప్రజలు

ప్రజాశక్తి -కందుకూరు : ఒక్కో సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమంటూ పోలీసు అధికారులు ప్రకటనలు ఇస్తుంటారు. అయితే ఆచరణలో అది కనిపించడం లేదు. నేరాల నియంత్రణకు సిసి కెమెరాల కోసం కందుకూరు ప్రజలు పెద్ద ఎత్తున చందాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఎంఎల్ఎ మానుగుంట నేరాలు అరికట్టడానికి సిసి కెమెరాలకు ఉన్న ప్రాధాన్యతను తెలుసుకుని దాతలను ప్రోత్సహించి చందాలు ఇప్పించారు. అంత ప్రాధాన్యత ఉన్న సిసి కెమెరాల నిర్వహణను పోలీసులు నర్లక్ష్యం చేస్తున్నారు. పట్టణంలో ఉన్న సిసి కెమరాలు పనిచేయడం లేదు. దీన్ని బట్టి సీసీ కెమెరాలకు పోలీసు విభాగంలో ఎంత ప్రాధాన్యం ఉందో అర్థం చేసుకోవచ్చు. అంత ప్రాధాన్యం ఉన్న నిఘా నేత్రాలైన సీసీ కెమెరాలు. పట్టణంలో పలుచోట్ల విరిగిపోయాయి. కందుకూరు పట్టణంలో కొన్నిచోట్ల సిసి కెమెరాలు పూర్తిస్థాయిలో మరమతులకు నోచుకోని పరిస్థితిలో తల పిస్తున్నాయి. స్థానిక టిఆర్ఆర్ కళాశాలకు వెళ్లేదారిలో సిసి కెమెరాలు పొంగి పోవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. నిర్వహణ లోపం పట్టించుకోని అధికారులు సిసి కెమెరాల నిర్వహణ లోపం పోలీస్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు బజార్లలోని సిసి కెమెరాలు పనిచేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో జరిగే రోడ్డు ప్రమాదాలు, అసాంఘిక కార్యక్రమాలు ఎవరూ చేస్తున్నారు





లింగసముద్రం మండలంలో..

ఘనంగా సీతారామ కళ్యాణం

ప్రజాశక్తి -కందుకూరు

స్థానిక కనిగిరి రోడ్డులోనిఅయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ఉన్న దక్షిణాభిముఖ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో కొత్తపల్లి సురేష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా ఆదివారం జరిగింది. టిటిడి వేద పండితులు సీతారామస్వామి, అవినాష్ స్వామి, కిషోర్ స్వామి, కోదండ రామాచార్యులు, పున్నమాచా ర్యులు శాస్త్రోక్తంగా, అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గణపతిరాజు వెంకట శేషగిరిరావు శ్రీ సీతారాముల కళ్యాణ వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది.

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని తిమ్మారెడ్డిపాలెంలో కోదండ రామ స్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. దేవాలయంను ప్రతిష్ఠ చేసి ఎనిమిదేళ్లయిన కళ్యాణం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు కళ్యాణం కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదానం చేశారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందనీకుండా తెలుగుదేశం పార్టీ అడ్డుకొంటోందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వనివ్వకుండా కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అయితే కోర్టు కేసులను అధిగమిస్తాం, అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి ఇళ్ల స్థలాలు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు నెల్లూరు పర్యటనలో టిడ్కో గహాల వద్ద సెల్ఫీ తీసుకొని, నా హయాంలో కట్టిన ఇళ్లు అని మురిసిపోతున్నాడని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా తన హయాంలో పేదలకు తాను కట్టించిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేయలేకపోయాడని అయన ఏద్దేవా చేశారు. 2017లో చంద్రబాబు తన హయాంలో నిర్మించిన ఇళ్లకు బిల్లులు చెల్లించకుండా పేదలను మోసం చేశాడని మంత్రి కాకాణి విమర్శించారు. చంద్రబాబు పేదల సంక్షేమం గురించి పట్టించుకోకుండా వారిని అప్పుల ఊబిలో నెట్టి, వెళ్లిపోయాడని విమర్శించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. గడప గడప కార్యక్రమానికి వచ్చిన మంత్రి గోవర్ధన్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు.



ఆటోనగర్‌లో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణం ఆటోనగర్ ప్రాంతంలో పట్టణ ఆటో కార్మికుల ఆధ్వర్యంలో తాగునీటి చలివేంద్రాన్ని కార్మికులు ప్రారంభించారు. ఆటో నగర్‌లోని బాబా వెల్డింగ్ షాప్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ చల్లని మంచినీటి చలివేంద్రాన్ని కార్మికులు ప్రారంభించి ఇతర కార్మికులకు పాదచారులకు నీటిని అందించారు. ఆటోనగర్ ప్రాంతం మీదుగా పలు ఆఫీసులకు స్కూళ్లకు ఇతర పనుల కోసం ప్రజలు తరచూ వెళ్తూ ఉంటారని గత వారం రోజులుగా ఎండల తీవ్రత దృష్ట్యా ఆటో కార్మికులతో పాటు పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇక్కడ చల్లటి కుండలలో మంచినీటిని ఏర్పాటు చేసినట్లు కార్మికులు తెలిపారు.

విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు గ్రామం వద్ద ఉన్న దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్‌లో ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు 6వ తరగతిలో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ ఇందుపూరు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ట్రస్టులో మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకు ట్రస్టు తన వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ట్రస్ట్ చైర్మన్ దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్ని విధాల సహకరిస్తున్నారని తెలియజేశారు. మండలంలోని చెందిన 220 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు. వచ్చే ఆదివారం ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు దేవిరెడ్డి దశరథ రామిరెడ్డి తదితరులు ఉన్నారు.



ఖాజామియాకు డాక్టరేట్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ మ్యాజిక్ ఆర్ట్ యూనివర్సిటీ మ్యాజిక్ బుక్ రికార్డ్ వారి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సేవలు సామాజిక సేవ విభాగంలో డాక్టర్ షేక్.ఖాజామియాకు గౌరవ డాక్టర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్శిటీ వారు అందజేశారు. ఖాజామియా గ్రామీణ వైద్యుడిగా సుమారు 30 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలు అందించారు. ప్రపంచ స్థాయిలో పేరుపొందిన రెడ్‌క్రాస్ సొసైటీ సెయింట్ జాన్ అంబులెన్స్ సంస్థ ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు, ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించారు. కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర ఫెడరేషన్ నాయకులుగా పనిచేస్తూ కోవిడ్ కష్టకాలంలో కరోనా వ్యాధిపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ అనేక ఉచిత వైద్య సేవలు అందించారు. ఆరోగ్యవంతంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ ఖాజామియాకు గౌరవ డాక్టరేట్ పట్టా ఇవ్వడం గ్రామీణ వైద్యులకే గర్వకారణమని మండల ప్రజలు గ్రామీణ ప్రాంత వైద్యులు కొనియాడారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎఎస్‌పేట మండల ప్రజలకు సేవలందిస్తున్న డాక్టర్ ఖాజామియాకు గౌరవ డాక్టరేట్ రావడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేసే డాక్టర్ ఖాజామియా మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

టిడిపి బలోపేతానికి కృషి చేయాలి



ప్రజాశక్తి-కావలి : రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని టిడిపి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు పరిధిలోని కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల బీసీ సాధికారిక, ముదిరాజ్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు కొండా తిరుపతిరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాధికారిక కన్వీనర్ పివిఎల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున ప్రతినిధులను నియమిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. టిడిపి పార్టీ బీసీలకు, ముదిరాజుల ఎదుగుదలకు తీవ్రస్థాయిలో కృషి చేస్తుందని, ప్రతి పార్లమెంటు పరిధిలోని బీసీల ముదిరాజుల విశేషంగా కృషిచేసి పార్టీ విజయానికి దోహదపడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలియజేశారు. కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల టిడిపి ముదిరాజ్ నాయకులు కొండా వెంకట్రావు, పిలిమిట్ల వెంకట నారాయణ, సుబ్రహ్మణ్యం, పులుసు రమేష్, ఆదినారాయణ, కాటేపటి సూర్య, పుల్లయ్య, ప్రసాద్, దయాకర్ పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ



ప్రజాశక్తి-కావలి : కావలి ఇందిరానగర్‌లో ఉన్న కావలి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న షేక్.జమీర్ వలీ బాషా స్వగృహంలో ఆయన భార్య షేక్.హాజీముస్సీసా బేగం జ్ఞాపకార్థంగా ఆదివారం నిరుపేద ముస్లిం మహిళలకు చీరలు, టవల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి 1 టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు పాల్గొని ఈ పంపిణీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో హాజీముస్సీసా పేరుపై జమీర్ మహిళలకు చీరలు, టవల్స్, పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. జమీర్ చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. వృత్తి రీత్యా పోలీస్ శాఖలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి అని, దృఢ సంకల్పం, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ మంచిపేరు ప్రఖ్యాతులు పొందుతున్నారని తెలియజేశారు. భగవంతుడు వారి కుటుంబానికి ఎల్లవేళలా అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు పందిటి.కామరాజు, హ్యాపీ సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా, హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్.ఫనీబాషా, గౌరవ సలహాదారులు మొగల్.సిరాజ్‌బేగ్, చేవూరు.ప్రభుదాస్, బి.వి.రత్నమ్మ, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎం.వి.ప్రసాద్‌రావు, కె.రాంబాబు, షేక్.జమీర్, తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో వైద్య శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : బష్యం చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో బోగోలు రాజా వీధిలో ఉన్న షిరిడి సాయిబాబా మందిరం 11వ వార్షికోత్సవం సందర్భంగా మెగా వైద్య శిబిరాన్ని మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు వారి సహకారంతో ఆదివారం కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ డాక్టర్లు ఎం జయరాం, ఎ వైష్ణవి, కె సింధు రెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, వై యువరాజ్, ఎన్ అవినాష్ లు ఫ్యామిలీ షుగర్, బిపి, థైరాయిడ్, కేన్సర్, హార్ట్ సంబంధించిన సమస్యలను చూసి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆనంద్ సాగర్, శ్రీహరి, తోటపల్లి సాగర్ ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులున్నారు.



నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్‌టిఆర్‌నగర్‌లోని జిఎస్‌ఎం కార్యాలయంలో శ్రీ గణేష్ సేవామిత్ర మండలి 2023 నూతన కార్యవర్గ సభ్యులందరూ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. గణేష్ సేవామిత్ర మండలి అధ్యక్షులు ఎన్నో సేవా నిర్వహిస్తామని తెలిపారు. 13వ సారి అధ్యక్షులుగా గాలి శ్రీధర్, సెక్రటరీగా రాజేష్, కోశాధికారిగా ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా దండి సుమన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుధా, సలహాదారులుగా వినయ్, మహేష్, దిలీప్, విపుల మిగతా సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీధర్ రాబోయే రోజులలో మరి ఎన్నో సేవలతో అందరికీ ఆదర్శంగా నిలుస్తామన్నారు.

ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల వ్యాప్తంగా చర్చిలలో క్రైస్తవ సోదరులు ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. యేసు క్రీస్తు సిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాలను క్షమించడానికి భూమిపై మళ్లీ అవతరించారని, ప్రేమ, సహనం శాంతిని పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు ప్రేమ స్వరూపుడని పేర్కొన్నారు. చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

మహిళల ఆర్థిక సుస్థిరతకు చర్యలు

డిఆర్‌డిఎ పిడి కె.వి.సాంబశివారెడ్డి

ముఖాముఖి



ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సుస్థిరతకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది. ఆ క్రమంలో స్వయం సహాయక సంఘాలల్లో సభ్యులుగా ఉన్న ప్రతి మహిళకు లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం నిధులు జమచేస్తుంది. ఆ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రెండు విడతల్లో ఆసరా పథకంలో నిధులు మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ ఆసరా పథకంలో మూడవ విడత నిధులు విడుదల చేసింది. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ఈ పథకం అమలు తీరు ఏ తరహాలో నిర్వహిస్తున్నారో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కెవి.సాంబశివారెడ్డి మాటల్లో...

ప్రశ్న. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు విడుదల చేసిన వైఎస్ఆర్ ఆసరా పథకంలో ఎంత మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమచేశారు.. మొదటి విడతలో ఎంత మందికి, రెండవ విడతలో ఎంత మందికి, మూడవ విడతలో ఎంత మందిని ఎంత నగదు జమచేశారు..?

జవాబు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థిక సుస్థిరత కల్పించేందుకు ప్రతి సంక్షేమ పథకంలో అవకాశం కల్పిస్తుంది. ముఖ్యంగా వైఎస్ఆర్ ఆసరా పథకంలో 2020-21లో 31,569 సంఘాలకు చెందిన 3,09,877 మందికి రూ.250.23 కోట్ల నగదును మొదటి విడతగా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. రెండవ విడతగా 2021-22లో 34,323 సంఘాలకు చెందిన 3,28,646 మందికి రూ.285.18 కోట్ల నగదు జమచేసింది. మూడవ విడతగా 2022-23లో 34,443 సంఘాలకు చెందిన 3,29,815 మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.290.17 కోట్ల నగదు జమచేసింది.

ప్రశ్న. వైఎస్ఆర్ ఆసరా పథకంతోపాటు మహిళలు ఆర్థికాభివృద్ధి చెందేందుకు బ్యాంకుల నుంచి రుణాలు అందజేస్తున్నారా..?

జవాబు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమంలో వైఎస్ఆర్ ఆసరా పథకం అతిపెద్ద రత్నం. ఈ పథకాన్ని స్వయం సహాయక సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడుతున్నారు. ఈ పథకం ద్వారానే కాకుండా ఔత్సాహికులైన ఒకొక్క మహిళకు రూ.75 వేలు రుణంగా అందజేస్తుంది. ఈ రుణంతో చిరువ్యాపారాలైన కిరాణా షాపుల నిర్వహణ, పాడిగేదలు తదితర వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది.

ప్రశ్న. సంక్షేమ పథకాలు అమలు చేయడం.. ఆ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించడంతోపాటు వారి కుటుంబ ఆరోగ్య పరిరక్షణకు చర్యలేమైనా తీసుకుంటున్నారా..?

జవాబు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు నవరత్నాల పేరుతో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. ఈ సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించి మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది. అదే విధంగా కుటుంబ ఆరోగ్య పరిరక్షణ అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ చిరుధాన్యాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రకటించిన నేపథ్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు చిరుదాన్యాలు తయారు చేసేందుకు ప్రోత్సహిస్తున్నాం. అందులో భాగంగా ఇటీవల నగరంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత చెల్లింపు కార్యాక్రమంలో చిరుధాన్యాల పండుగ విజయవంతంగా నిర్వహించాం.



సంయుక్తసంస్థలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం వెంగళరావు నగర్లో ఉన్న సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం అడవిరాజుపాలెం నివాసులు వరముణి కుమార్ – అనీల దంపతుల కుమార్తె చిన్నారి ఘన సాహితి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, దాతలు వరముణి కుమార్, అనీల, కీర్తి వర్ధన్, ఘన సాహితిలు పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు వారి కుమార్తె చిన్నారి ఘన సాహితి పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు పోయి వృథా ఖర్చులు చేయకుండా పేద పిల్లలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నేటి దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారికి సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

గంగపట్నంలో పార్టీల చిచ్చు..

- 4 కుటుంబాలను వెలివేసిన గ్రామస్తులు

- దాహార్తిని తీర్చాలని బాధితులు ఆవేదన



తమ బాధను తెలుపుతున్న బాధితులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం పంచాయతీలోని తంగిరాల వారి కండ్రిగ గ్రామంలో వ్యక్తిగత తగాదాలు కాస్త ఓ నాయకుడి కనుసన్నలతో చిలికి చిలికి పార్టీల చిచ్చుతో గ్రామం అట్టుడికి పోతుంది. ఆ గ్రామంలోని నాలుగు కుటుంబాలను గ్రామస్తులు వేలువేస్తూ తాగడానికి నీరు, అంగడి వద్ద సరుకులు తమకు ఇవ్వకుండా గత రెండు రోజుల నుంచి ఇబ్బందులు పెడుతున్నారని సదరు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధితుడు ఓసూరు జనార్ధన్ వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఏప్రిల్ 3న శ్రీరాముల వారి కళ్యాణం సందర్భంగా తిరునాల్లో పెట్టిన డీజే ప్రోగ్రాం, మాతమ్మ డ్యాన్స్‌లో తలెత్తిన తగాదాలే కారణమని బాధితులు తెలిపారు. తాము జనసేన సానుభూతి పరులమనీ అందువల్ల వైసిపి సంబంధించిన ఓ నేత బలవంతంగా తనపై కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా వారు అంతటితో ఆగక తమకు సంబంధించిన 4 ఇళ్లను ఊరు నుంచి వేలివేశామని, నీళ్లు, అంగడిలోని సరుకులు తమకు ఇవ్వకుండా అడ్డుకుంటూ అడుగడుగునా తమ కుటుంబాలను ఇబ్బంది పెడుతున్నారని తమకు రక్షణ కల్పించాలని మీడియాతో వాపోయారు.

వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు ప్రసాద్‌ను వివరణ కోరగా.. గత రెండు రోజులు ముందు ఊర్లో గొడవలు జరిగాయని, అప్పటినుండి ఆ 4 కుటుంబాలకు నీళ్లు ఇచ్చారంటే వాటర్ ప్లాంట్ విధుల నుండి నిన్ను తొలగిస్తామని హెచ్చరించారన్నారు. అందువల్ల తాను నీళ్లను వారికి ఇవ్వలేనని చెప్పానన్నారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

పులి రామకృష్ణయ్యకు ఘననివాళులు

ప్రజాశక్తి-విడవలూరు

ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, శ్రీకాకుళ పోరాట యోధుడు, పౌరహక్కుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, పులి రామకష్ణయ్య భౌతిక కాయానికి పార్లపల్లి గ్రామంలో ఆయన స్వగృహం వద్ద సిపిఎం జిల్లా కమిటీ సంతాపం ప్రకటించి నివాళు లర్పించింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్య దర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యు లు ఎం.మోహన్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు టి.దయాకర్, గోనె దయాకర్, శాఖ కార్యదర్శి బడుగు సుబ్బయ్య నివాళులర్పించి సంతా పం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

వాగాల పుల్లయ్య సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వాగాల పుల్లయ్య సేవలు మరువలేనివని బిఎస్ఆర్ హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ షకీలా అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణ పరిధిలోని వెంకట్రావుపల్లి ఎస్‌టి కాలనీ వాగాల పుల్లయ్య 25వ వర్ధంతి కార్యక్రమాన్ని వారి కుమారుడు క్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వాగాల శ్రీహరి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత వాగాల పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బిఎస్ఆర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ షకీలా మాట్లాడుతూ పుల్లయ్య సేవలు అభినందనీయమన్నారు. వారి కుటుంబ సభ్యులు గత 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహించడంపై వారికుటుంబ సభ్యుల ను ఆమె అభినందించారు. అంతేకాకుండా పుల్లయ్య గతంలో ఎన్నో దళిత భూ సమస్యలపై పోరాటం, సామాజిక కార్యకర్తగా చేసిన సేవలు మరువ లేనివని, ఆయన చనిపోయిన ప్రస్తుతం ప్రజల మనసుల్లో ఉండడం సంతోషించాల్సిన విషయ మన్నారు. వారి కుమారులు కూడా తండ్రి అడుగుజాడల్లో సేవా కార్యక్రమాలను ప్రస్తుతం నిర్వహించడం వారుచేసే సేవ సామాజిక కార్యక్ర మాల్లో తాను కూడా పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పేద, దళిత, ధనిక అనే తేడాలు లేకుండా సేవాభావంతో పనిచేసిన వారు ఇలాంటి గుర్తింపు పొందగలరన్నారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు జి.శివప్రసాద్, కెవిపిఎస్ నాయకులు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని, జెవివి నాయకులు హరికృష్ణ, సాదిక్ హుస్సేన్, పుల్లయ్య కుటుంబ సభ్యులు నారాయణమ్మ, శ్రీనివాసులు, శ్రీహరి, శారద, రవిప్రసాద్, రవి వర్మ, శ్రీ లక్ష్మి, వెంకటలక్ష్మి, రోనిత్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.



పుల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణంలోని విశ్వోదయ బాలికోన్నత పాఠశాలలో 1983-88వ సంవత్సరానికి చెందిన 6-10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థినులు ఆదివారం "గెట్ టూ గెదర్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులైన జార్జినా, కుసుమాంబ, జయమ్మ, మహాలక్ష్మమ్మలను సన్మానించి వారికి పాదాభివందనం చేశారు. అనంతరం "గెట్ టూ గెదర్" నిర్వాహకులు పూర్వ విద్యార్థినులు పల్లకి, పద్మజ, మంజుల, త్రివేణి, బీబ్ జాన్, శ్రీలత మాట్లాడుతూ ఆ నాడు మా గురువులు నేర్పిన విద్యాబోధన వల్లే మేమందరం ఉన్నతమైన స్థానాలు చేరుకున్నామన్నారు. చాలా సంవత్సరాల తర్వాత తామందరం కలసి ఆ నాటి మధురానుభూతులు నెమరు వేసుకున్నామన్నారు. స్కూల్లో కొన్ని సదుపాయాలను కూడా తమ సొంతనిధులతో జ్ఞాపకార్థంగా ఇస్తామని స్కూల్ హెచ్ఎం మాధవికి తెలియజేశారు.

గిట్టుబాటు ధర కల్పించని ప్రభుత్వం

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్టప్రాంత రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎపి రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామాల పొలాలలో రైతులతో ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 3000 ఎకరాల్లో మొక్కజొన్న అనేక పంట సాగులో ఉన్న పంటలకు గిట్టుబాటు ధర లేక ఆవేదన చెందుతున్నారన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు లక్షల ఖర్చు వెచ్చించి ఏర్పాటు చేసిన ఫలితం శూన్యమని రైతులకు ఒరిగిందేమీ లేదని ఆయన వాపోయారు. రైతు పక్షపాతి చెప్పుకునే ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతు భరోసాల ద్వారా మొక్కజొన్న తదితర పంటలను కొనుగోలు చేసి రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాకు వెంకటయ్య



మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

కాజ్‌వే నిర్మాణంపై స్పష్టతనివ్వాలి

- ఎంఎల్‌ఎకు సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన దినేష్ రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ముదివర్తి నుండి ముదివర్తి పాలెం కాజ్ వే బ్రిడ్జ్ నిర్మాణంపై ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి చాలెంజ్ విసిరారు. ఆదివారం ముదివర్తిపాలెం గ్రామంలోని ఇదేమి ఖర్మ మన రాష్ట్రాన్ని కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోవూరు ప్రజలకు కాజ్ వే నిర్మిస్తేనే మళ్లీ ఓటుకు వస్తానని బూటకపు మాటలు చెప్పిన ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ప్రజల దగ్గరకు ఓటుకి వస్తారని ప్రశ్నించారు. రెండు ఏళ్ల ముందు కాజ్ శాంక్షన్ అయిందని మళ్లీ మూడు నెలల ముందు కృష్ణపట్నం పోర్టు దగ్గర బటన్ ముఖ్యమంత్రితో మళ్లీ బటన్ నొక్కి ప్రజలను వెర్రి బాగుల వాళ్లను చేస్తున్నారని విమర్శించారు. కాజ్వే నిర్మించి ప్రజల వద్దకు మళ్లీ ఓటుకు రావాలని చాలెంజ్ విసిరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, కార్యనిర్వాక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, నాయకులు నాగరాజు, మునగాల రంగారావు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న'




మాట్లాడుతున్న ఎంఎల్ఏ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

లిభావి తరాల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అనేక రకాల సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భవిష్యత్ తరాలకు భరోసా అందిస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చేజర్ల మండలం మామూడూరు ఎస్‌సి కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల కాలంలో వారి కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాల బ్రోచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వారికి బాసటగా నిలుస్తున్నారన్నారు. అంతేకాక సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా గ్రామాల్లో సమస్యలను త్వరగా తెలుసుకుని మరింత త్వరగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు కాలనీలో డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే ఆయా శాఖల అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించి మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ ఆములూరు పంచాయతీ పరిధి గొల్లపాలెం గ్రామంలో సర్పంచ్ షేక్ కరిముల్లా షా ఖాదర్ ఆధ్వర్యంలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి విరివిగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా ఆయను ముఖ్యమంత్రిగా, ఎంఎల్‌ఎగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా ఈ రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లినా ఏదో ఒక సంక్షేమంతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఎఎంసి వైస్‌చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లికార్జున, చల్లా ఇంద్రసేనా, కోటయ్య, షేక్ ఉస్మాన్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



బిట్రగుంటలో...

ప్రజాశక్తి-బిట్రగుంట : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మండలంలోని మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు ఆధ్వర్యంలో ఆదివారం బోగోలు సచివాలయం వన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ రఘు మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మద్దిబోయిన కీర్తన, సర్పంచ్ పి.అనిత, సీనియర్ నాయకులు రమణయ్య, పి.ఉదయ్ కుమార్, నాయబ్ రసూల్, విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల, వైస్ ప్రెసిడెంట్ పెండ్లి వెంకటేశ్వర్లు, ఏకే సుందర్‌రాజ్, మద్దిబోయిన శేఖర్, నాగులవరం పంచాయతీలో సర్పంచ్ రామారావు, మల్లారెడ్డి, కొండ బిట్రగుంట గ్రామంలో మండల జెఎస్‌సి కన్వీనర్ కర్తం సురేందర్‌రెడ్డి, మంగమూరు సర్పంచ్ సుప్రజ, జక్కపల్లి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్ గౌడ్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నేతలు

సమన్వయంతో పని చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైసిపి కార్యకర్తలు, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పాని చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం జెసిఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో గృహసారథులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు రాబోయే ఎన్నికల కోసం సమన్వయంతో పనిచేస్తే వైసిపి విజయం తథ్యమన్నారు. నాయకులు విభేదాలు పక్కన పెట్టి పార్టీ అభివృద్దే ధ్యేయంగా గ్రామస్థాయి నుంచి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఇంటి తలుపు తట్టి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం గృహ యజమానులతో మాట్లాడి జగనన్న మాభవిష్యత్ స్టిక్కర్లను ఇంటి గోడలకు, సెల్‌ఫోన్‌కు అంటించాలని సూచించారు. కార్యక్రమంలో కన్నపురెడ్డి అమర్నాథ్ రెడ్డి, సోమల మాధవరెడ్డి, కోనంకి శ్రీనివాస నాయుడు, కేతుగుంట సర్పంచ్ నాగేల్ల హరితేజ, ఏపిలగుంట సర్పంచ్ భూమన నారాయణరెడ్డి, దుద్దుగుంట రవికుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, చంద్ర నారాయణస్వామి, గువ్వల వెంగళ్రెడ్డి, ఇందూరు అబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డి.ఎస్.పి. మృతికి సంతాపం

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆత్మకూరు డిఎస్‌పిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన వెంకటేశ్వరరావు అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలసిఆయన చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఆత్మకూరులో డిఎస్‌పిగా విధులు నిర్వహించే సమయంలో అందరి మన్ననలను పొందారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : డి.ఎస్.పి. వెంకటేశ్వరరావు చిత్రపటానికి ఉదయగిరి సిఐ గిరిబాబు, ఎస్ఐ ఎన్.ప్రభాకర్, సిబ్బంది ఆదివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్పీగా విధులు నిర్వహించి ఇటీవల ఐజి కార్యాలయానికి బదిలీపై వెళ్లి విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. అందులో భాగంగా వెంకటేశ్వరరావుకు ఉదయగిరి పోలీస్ సిబ్బందితో ఘన నివాళులర్పించామన్నారు. అనంతరం ఆయన చేసిన సేవలు కొనియాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.